# కనీడ

—శాంతిస్వరూప్

కారు హెడ్‌లైట్ల కాంతిలో అల్లంత దూరంలో ఇల్లొకటి కనపడింది!—
కుంభవృష్టిగా కురుస్తున్న వాన, లైట్ల వెలుగులో, పూసల తెర లాగుంది! —
నిరుద్యోగి పాలిట–మొదటి ఇంటర్వ్యూ కార్డంతటి హాయినిచ్చిందా యిల్లు నాకు!—

కారుప్రక్క ఫ్రంట్‌ల్లో గాలి పూర్తిగా పోయి. ఇనపరిమ్మ నేలకు తగుల్తున్నా, ఇంతదూరం ఎలాగో లాక్కొచ్చాను!—
వర్షంతో దారి సరిగ్గా కనపడక, ఆ టైరు వెళ్ళి, గుంటలో యిరుక్కుపోయింది!—

కారు కుడిపక్కగా ఒరిగింది!—
ఒరిగినవైపు వొంగిచూసాను—
ఐయామ్ సేవ్డ్!—
నేచాలా అదృష్టవంతుణ్ణి—
అటుప్రక్కన పెద్దలోయ!—

కారుఅద్దాలన్నీ ఎక్కించి, డోర్ లాక్ చేసి, ఆ ఇల్లు చూసిన వేపుగా పరుగెత్తాను—
వాన విపరీతంగా కురుస్తోంది!—
దారంతా బురద–చీకటి–
చేతిలో బ్యాటరీ ఐనా లేదు—
తపాతపా– బురదలో ఇరుక్కుపోతున్న కాళ్ళు, బరువుగా లాక్కుంటూ పరుగుసాగించాను–
అట్టా!

కాలు బురదలో జారి రాయి తగిలింది!— వంగి చూసుకునే ఓపికా లేదు – టైమూ లేదు— అప్పటికే సగం పైగా తడిసి పోయాను–ఓపికంతా కూడదీసుకుని, పరుగెత్తాను–ఆ ఇంటికేసి తడిసి ముద్దయి పోయాను!–

అది చాలా పాతరకపు ఇల్లు– ముందర చాలా ఎత్తయిన స్తంభాలు–చిన్న వరండా–చుట్టూ చిన్న చిన్న చెట్లూ–పిచ్చిపిచ్చి మొక్కలు ఏవేవో దుబ్బుగా పెరిగినయి – చీకటి దట్టంగా వుంది!– ఇంట బయట కాని – తలుపులకాని వెలుగు లేదు– ఈ హోరు వానలో లైట్లు పోయుంటాయనుకున్నాను–

వరండామీద నీళ్ళు తుడుచుకుని–టకటక–తలుపు తట్టాను– వాన హోరు మరీ ఎక్కువైంది– లోపల్నించి ఏమీ జవాబు రాలేదు– ఈసారి తలుపు కొద్దిగా గట్టిగా బాదాను– చెదలు రాలాయి పైనుంచి–సన్నగా చిదర పుట్టి దులుపుకున్నాను– . విస్సుగా.

తరువాయి 10వపుట


## NOTICE

IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE
CITY SMALL CAUSES COURT, AT HYDERABAD.

S. C. No 9 of 1970

Between .

Nanak Singh — Plaintiff.

And

P. V. Satyanarayan & another.— Defendants.

To

(1) P. V. Satyanarayan s/o Ramaswamy,
(2) Mrs. K. S. Vidyasagar, w/o K. S. Vidyasagar, both residents of 235-B,B.H.E. Quarters, Ramchandrapuram, Hyderabad-A.P.

Whereas the Plaintiff has filed a suit against you for payment of Rs. 1270/–. You are hereby called upon to appear in this court, on 11–9–1970 at 10–30 A. M., in person or through a duly authorised Advocate, to answer the claim. Take notice that in default of your appearnce, the suit will be heard and determined exparte

By Order
Mohd. Hassan Khan
Advocate

[7వ పుట నుండి]

ఆ వరండాలోకి వానజల్లుకొట్టి తడుస్తున్నాను-

వున్నట్టుండి మెరుపు మెరిసింది'-

నాగుండె ఒక్కసారిఆగి రెట్టింపు వేగంలో కొట్టుకుంది-

మెరుపు వెలుగులో-వరండాలో మూలగా-నీడలో లీలగా-

నీలుక్కుపోయి- చేతులుకాళ్లు-చాచి పడుకోబెట్టిన-మనిషిశవం!-

నే భయపడలేదు-

స్వతహాగానే సైంటిస్టుని-కుతూహలం నాకు కూసువిద్య-

తలుపు పక్కగావున్న" గోడ నానుకున్నాను—

సున్నం రాలింది! -

తడబడుతూ తడుముకుంటూ అక్కడిదాకా వెళ్ళాను—

అడుగులో అడుగు వేసుకుంటూ—

చీకటి—!

ఏమీ కనపడడంలేదు-

నిప్పుపుల్లయినా లేదు-

సిగరెట్టు కాల్చుకునే అలవాటు లేనందుకు కొంచెం చింతించాను—

రెండుమూడడుగులేసి బూటుకాల్తో తన్నాను—

టక్!—

వింతశబ్దం వచ్చింది—

జివ్వున చలిగాలి వీచింది—

మరికొంచెం గట్టిగా తన్నాను—

టక్! టక్!—

అదే చప్పుడు—

ధైర్యచేసి వొంగి చేత్తో తాకి చూసాను—

పొడుగాటి స్తంభాల మధ్యలోంచి జల్లుకొట్టింది—

తడిసి చలికి వణుకుతున్న నా వేళ్ళకి వింతగా కరుకుగా తగిలింది-

ఆశ్చర్యంతో అంతా గమనించి చూసాను——

నాకు కడుపుబ్బ నవ్వొచ్చింది—

నవ్వలేదు-

నా పిరికితనానికి నేనే కొయ్యబారాను-

ఆ కొయ్యమొద్దుని చూసి శవమనుకున్నందుకు-

వానింకా కురుస్తూనే వుంది!

లేచి మళ్ళా వెనక్కి తలుపు దగ్గరికెళ్లాను,

తలుపు తీసిలేదు.

కసికొద్ది విసురుగా తోసాను.

ధభాల్న తలుపు రెక్కలు తెరుచుకుని,

ముందుకు పడబోయి నిలదొక్కుకున్నాను.

లోపలి కడుగుపెట్టబోయి—— ఆగాను.

"రండి! ఆగిపోయారే".

సన్నగా— లేనగా— తియ్యటి గొంతు—వినపడింది.

గడపదాటి అడుగు లోపలికేసాను.

కాటుకలాంటి కటికచీకటి.

నిశ్శబ్దంగా వుంది,

నా ఉశ్వాస నిశ్వాసలు నాకే వినపడ్తున్నాయి.

చుట్టూ కలియచూశాను.

ఏమీ కనపడలేదు.

రండని పిల్చినవారు కనపడరేమిటాని.

అనుకున్నాను.

"నా కోసం ఎదురు చూస్తున్నారా".

మళ్ళీ అదే గొంతు.

వూ.

## చుక్కాని పాఠకులకు శుభవార్త

శ్రీ శ్రీ శ్రీ కె. అనంతపాడి తాయిగారు ప్రఖ్యాత గణిత శాస్త్ర జ్యోతిష్కులు చుక్కాని పత్రిక ద్వారా భూత భవిష్యత్ వర్తమాన ప్రశ్నలకు సమాధానము తీయగలరని తెలియచేయుటకు సంతసించుచున్నాం.

వివరములు: వచ్చే పత్రికలో

## గమనిక

దయచేసి కోర్టు ప్రకటనలు పంపువారు గొలుసుకట్టులో గాక విశదముగా వ్రాసపంపిన ఎక్కువ తప్పులు దొర్లకుండా అచ్చువేయుటకు తోడ్పడగలరని ఆశిస్తాం.

సం॥

అవునన్నట్టుగా తలూపాను,

కొంచంసేపు నిశ్శబ్దంగా ఎదురు చూశాను.

బయట వాన హోరుతప్ప ఇంకేమీ వినపడటంలేదు,

నాకు దెయ్యాలమీద నమ్మకం లేదు.

కీచురాళ్ళ ధ్వని వినవస్తోంది.

"నీ పేరేమిటి?"

"నా పేరు—" చెప్పాను

మనిషెక్కడో దాక్కుని మాట్లాడు తున్నట్టుందనిపించింది.

చీకటికి కొంచం అలవాటు పడ్డాయి కళ్ళు,

కలయచూసాను.

అదో పెద్ద దర్బారు హాలంతటి గది పొడు గాటి స్తంభాలు.

ఎదురుగా వున్న పైపింకో గదికి దారి చూపుతున్నది.

"ఎందుకొచ్చారు".

జవాబుకోసం అడిగినట్లుగా జవాబిచ్చాను "వానలో కారు పాడైపోయింది. వాన తగ్గంగానే వెళ్తాను. మళ్ళీ వర్షం పడుతుంది."

ఆ ఎడం చేతి గదివేపు రెండడుగులు వేశాను. తలమీద నీళ్ళచుక్కలు పడ్డాయి. పైకి చూస్తే మారులోంచి నీళ్ళు కారుతున్నాయి. తల తుడుచుకుని కదలబోయాను. ముఖాని కడ్డంగా సన్నగా మెత్తగా చక్కిలిగింత పెట్టేలా ఏదో తగిలింది. చేత్తో తడిమి చూసాను. సాలీడు గూడు తీగల్లోక ఈగలా ఇరుక్కుపోయాను. రెండు చేతుల్తోటి మొహం తుడ్డుకుని లుంగీ చుట్టుకున్న ఆ తీగల్ని తీసిపారేసి ముందుకు నడిచి ఆ గదితలుపు తోశాను చీకటి గాఢం.

"లోపలికి రండి".

ఆహ్వానంగా పిలిచారెవరో. ఆశ్చర్యంగా అడుగేసాను, వెలుగులోంచి చీకట్లోకొచ్చాను. మనిషి జాడ లేదు. అంతా నిశీధిని సమాధి చేసినట్లుంది.

'నామీద మీకునమ్మకముందా?'

"వుంది", అని చెప్పబోయిన నా తడారిన పెదాలు తడుపుకున్నాను.

'మీరునన్ను మర్చిపోయారా?' నిలబడి నేను నాలుగు దిక్కులా చూశాను. నిశబ్దాన్ని జీల్చుకుంటూ వస్తున్న ఆ శబ్దాలవైపు ఏమీ కనపడలేదు. ఎవరైనా తోడుంటే దీనంతేదో తేల్చుకోవాలనుకున్నాను

"మీ-తోడు-నేనుంటాడు". మనసులో మాట పసిగట్టినట్టు మాట్లాడింది. నాకు తెలీకుండా నాలో భయం ప్రవేశించింది మగాడిని ఆడగొంతుకకి భయపడబడటం బాగుండలేదని కూడదీసుకున్న ధైర్యంతో పాటు వూపిరి బిగబట్టుకున్నాను,

"నువ్వు మగాడివేనా?"

"నైగండ్" దేవుడు దెయ్యాల మీద నమ్మకంలేని నానోట మొదటిసారి ఆ పదం వెలువడింది. మళ్ళీ నిశబ్దం చీకటి నిరీక్షణ,

"అహర్నిశలూ నీమీద ఆశలు పెట్టుకున్న చిన్నది నీకోసంవుంటే కదూ కనిపించవేం?" ఏం చెయ్యాలో తోచక నిలబడిపోయిన వాణ్ణి ఆ శబ్ద వచ్చిన వైపు కదిలాను.

"అగు ఆవేశపడకు"

ఆగిపోయాను, నానరాల నాద స్వరాలు అగిపోయాయి. నేనెవరికో లొంగిపోతున్నాను. నన్ను నే కోల్పోతున్నాను. నే స్పృహ కోల్పోతున్నాననిపించింది.

"నాకు లొంగి పోతున్నావని బాధపడకు. నీకు లొంగి నేసాధించేముందే శాశ్వతమైన సమాధినయ్యాను" సమాధికోసం చూసాను, కనపడలేదు.,

"కనపడను, నీకు నే కనపడను. నాకంటే నీకు ని సిరి ఎక్కువైపోయిందిలే ఎక్కువ" మాట పూర్తికాకముందే కారు బుర్రుమన్న చప్పుడు ఒక్క పరుగులో రెండంగల్లో బయట వరండాలోకొచ్చి చూసాను! నల్లటి నాకారు నవ్వుతూ ఒదిగివుంది! నిముక్తి ఎప్పుడన్నట్లు. వాన కురుస్తూనేవుంది గాలి జోరుగా వీస్తూనే వుంది. లోపలికి పోలేక నిలబడిపోయాను. భయంతో కాదు నీరసించి నిసుగెత్తి మొహంమీద పడ్తున్న జుట్టు వెనక్కితోసి. ఆలోచించాను. ఈ గొంతెవరిది? దెయ్యమా? భ్రాంతా? నాకు నమ్మకంలేదు. వళ్ళీ అంతు తెల్చుకోవాలనుకున్నాను.

"లోపలికి రండి".

అదేగొంతు. అహ్వానయ పూర్వకంగా, అందులో ఏదో తెలిని ఆవేశంవుంది. నా కాళ్ళు వాటంతటవే నడిపించుకెళ్ళాయి. కొన్ని క్షణాలు చీకట్లో కరిగిన తర్వాత.

"ఇంత ఆలస్యం అయిందేం?

ఏం చెప్పాలో, తెలీక, మూగపోయాను.

"నీకోసం మనిషిని పంపాను.",

ఆశ్చర్యపోయి, వెనక్కి తిరిగి, నేనొచ్చిన ద్వారంవైపు చూసాను.

[ తరువాయి 13 పుట ]


## శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకుచికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను, బలవంతులుగను చేయబడును మధుమేహం,కుష్టు, బొల్లి, కేన్సర్ క్షయ, సంతానము లేని వారు కూడ

శ్రీయోగిగారి

చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈచికిత్సవలన దేహములోనున్న వ్యాధులు తొలగిపోవుటయే గాక నూతన యౌవ్వనం కలుగును వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు

శ్రీ యోగాశ్రమము

పి. ఓ. పెదవాల్తేరు,

విశాఖపట్నం.

[ 11వ పుట నుండి ]

వెనకాతల్నించి నా భుజం మీద మెత్తటి చెయ్యిపడింది! రక్తం గడ్డ కట్టుకుపోయి. నరాలన్నీ నీలుక్కుపోతున్నాయనిపించింది. మెల్లిగా తడబడుతున్న చేతిని భుజంమీద వేసుకున్నాను. రివ్వుమంటూ గబ్బిలం ఎగిరిపోయింది, తేలిగ్గా వూపిరి పీల్చుకుని, అక్కడున్న పొడుగాటి స్తంభాన్నానుకున్నాను, సున్నం రాలింది. దులుపుకుని సున్నితంగా కాలానించి నిలబడ్డాను. ధభాల్న కిటికీ రెక్క తెరుచుకుంది. సన్నటి వెలుగొచ్చి పడిందాగదిలో సంతోషంతో రెండడుగులేసాను. ఆ వెలుగుకోసం- తపీమని చీకటైంది, రెక్క మూసుకుంది.

"నువ్వు వెలుగుని చూళ్ళేవు".

నా సంతోషంకోసం నన్నక్కడ చీకట్లో వుంచినట్టు విసుగ్గా విసురుగా వెనక్కి తిరిగాను.

'వెలుగులో దాన్ని చూళ్ళేవు'. కఠినంగా. కర్కశంగా, ఓమగాడి గొంతు వినపడింది. చెవులురిక్కించి విన్నాను. ఏమీ వినపళ్ళేదు. ఊపిరి బిగపట్టినడిచాను దర్బారు హాలంతటి గదిలో.

"అది మనిషికాదు" అన్పనిపించింది

"పిశాచి- చీకట్లోకూడా చూళ్ళేవు" కావచ్చననుకున్నాను,

"అది నీలోనేవుంది" ఆశ్చర్యపోయాను.

"అది నదిలాంటిది, పుట్టుకలో పట్టుండక పోను పోను పెద్దదై నిన్ను నట్టేట ముంచుతుందని తెల్సుకో". మాటలు స్పష్టంగా వినపడ్తున్నాయి. అన్నీ మగాడి మాటలే

"సెలయేళ్ళలా ఎగురుతూ నిన్నెగరేసుకుపోతుంది" నిజమేననుకున్నాను.

"ప్రవాహంలా పరువాలన్నీ నీమీద పరుస్తుంది మగవాడవని నిన్ను వరిస్తుంది." నవ్వుకున్నాను. పేలవంగా.

"ఏంలాభం! వరించిన మరో క్షణంలో నిన్ను వదేస్తుంది. తన చుట్టూ తిప్పుకుని మట్టిలో కలిపేస్తుంది". అయివుంటుందనుకుని మెల్లిగా ముందుకు నడిచాను.

"ఆగు అదెవరో తెల్సుకోకుండా అడుగెయ్యకు", చెప్పమన్నట్టుగా ఆగిపోయాను. కాసేపు మళ్ళీ నిశబ్దం కీచురాళ్ళ ధ్వని వినవచ్చింది. వానింకా కురుస్తోంది. ఉరిమింది. ఉలిక్కిపడ్డాను.

"అది నీలోని కాంక్ష, కోరిక, వాంఛ, నిన్ను నీడలా వెంటాడుతూ కీనీడలా నీదగ్గరే వుంటుంది". ఉరుముకంటే ఎక్కువధ్వని.

"కన్నెత్తి చూసావా, కాలిపోతావు జాగ్రత్త". హెచ్చరిక చాలా ఆప్యాయంగా వుండి, తీవ్రంగా జడిపించింది.

నేనేం చెయ్యాల్నా. మళ్ళీ ఆ సన్నటి గొంతు వినపడింది. ఆ గొంతులో బాధ నాకు వినపడింది.

కాదని నిరూపించు, కరిగిపోయిన కలలోంచి పైకి వురికొచ్చిన కాంక్షవిసుర్వు మగగొంతుక వాద వేసుకుంది. గబగబా నవ్వులు, వినిపించాయి. నానుదట చెమటపట్టింది మళ్ళీ నిశబ్దం, చీకటి.

ఆ హాలు దాటి వెనకవైపు కెళ్ళాను. చీకటి చిందులేస్తోంది, చుట్టూ ఒత్తుగా పెరిగిన పిచ్చి మొక్కలు దబ్బుగా పడున్నాయి కుడివేపుకి తిరిగిచూసాను. ఆశ్చర్యం ఆనందం. వెలుగు కనిపించింది. ఇంకో ఇల్లు కనపడింది. లైట్లు వెలుగుతూ, మనుషులు తిరుగాడుతున్న నీడలు మాత్రమే కన్పించాయి. గాలివాటుకి.

సరిగ్గా చెయ్యవయ్యా, రెండ్రోజులేదు నాటకం. ఇట్లా రిహార్సలేస్తే ఎప్పటికయ్యేటట్టు. కానీ కానీ, అన్న అమృతంలాంటి మాటలు వినపడ్డాయి.

హామ్మయ్య. అనుకుని, చెమట తుడుచుకుని, చెయ్యి విదిల్చాను. అబ్బా. చెయ్యికి గట్టిదెబ్బ తగిలింది మంచంకోడు

లే—లేరా—లే- బారెడు పొద్దెక్కినా ముసుగుతన్ని ముడుచుకు పడుకుంటావు, లే లే. అంటూ అమ్మ లాగేస్తున్న దుప్పట్లోంచి రాత్రి చదుకుంటూ పడుకున్న డిటెక్టివ్ నవల జారి కిందపడింది. మెళకువ తెలిసింది.

★


## దీర్ఘరోగులకు
## ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము (హస్త ప్రయోగము, అంగము సన్నగిలి కురచ సంభోగకాలమందు అసంతృప్తి నిచ్చి) ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగని వీర్యస్తంభనకల్గి హాయినిచ్చును. స్త్రీనికోరు ప్రతి పురుషుడు వాడ తగినది ఉబ్బసము, బోద కాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు గ్యారంటీ వైద్యము పోస్టుద్వారా కూడ చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ పి. కుమారస్వామి దేవర
ట్రావెలర్సు బంగ్లా రోడ్డు
తెనాలి (ఎ.పి.)